**అసిస్టెంట్ పోలీస్ కమీషనర్ విజయవాడ నార్త్ జోన్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది. 13-04-2017.**

# క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న నలుగురు వ్యక్తులు అరెస్టు

నగరంలో క్రికేట్ బెట్టింగ్ జరుగుతుంరని వచ్చిన సమాచారం మేరకు నగర పోలీస్ కమీషనర్ గారి ఆదేశాల మేరకు గట్టి నిఘాను ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపధ్యంలో సత్యన్నారాయణపురం పోలీస్ స్టేషన్ పరిధి కేదారేశ్వరపేట ఇంటిని కేంద్రంగా చేసుకుని గత కొంత కాలంగా సెల్‌ఫోన్‌లు ద్వారా క్రికేట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నట్టు వచ్చిన పక్క సమాచారం మేరకు సత్యన్నారాయణపురం పోలీస్ స్టేషన్ వారు రైడ్ చేయగా రెండు కేసులలో నలుగురు నిందితులను ది. 13. 04. 2017న సత్యన్నారాయణపురం పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీ సత్యన్నారాయణ గారు వారి సిబ్బందితో కలసి అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి రూ. 47. 000 వేల నగదు, 4 సెల్‌ఫోన్‌లు, స్వాధీనం చేసుకోవడం జరిగింది.

వివరాలలోకి వెళ్ళితే.... 1) సత్యన్నారాయణపురం, కేదారేశ్వరపేటకు చెందిన మల్లాది శివకోటేశ్వర రావు (46) గత 10 సంవత్సరాలనుండి వరణ్ బజాజ్ నందు రికవరి సెక్షన్ నందు పనిచేస్తూ క్రికేట్ అంటే పిచ్చికలదు అదేక్రమంలో తన స్నేహితులు కేదారేశ్వర పేటకు చెందిన వేనుకోటి వెంకట రమణరావు (58), కేదారేశ్వర పేటకు చెందిన ఏకుల రత్న (49), వీరు ముగ్గురు కలసి డబ్బులు పన్నంగా పెట్టి క్రికేట్ బెట్టింగ్ సెల్ పోన్ ద్వారా ఆడుతున్నారనే వచ్చిన పక్క సమాచారం మేరకు సత్యన్నారయణపురం పోలీసువారు కేదారేశ్వరపేటలో గల మల్లాది శివకోటేశ్వవ రావు ఇంటి పై రైడ్ చేయగా ముగ్గరు వ్యక్తులను ది. 13. 04. 2017వ తేది అరెస్టు చేసి వారి వద్ద 17,000 వేల నగదు, 3 సెల్ ఫోన్‌లు స్వాధీనం చేసుకోండం జరిగింది.

2) సూర్యారావు పేటకు చెందిన మోదింద్రన్ ఉదయభాస్కర రావు (41) మరియు మరొక వ్యక్తి నాని (ఇతను పరారీలో ఉన్నాడు) గత కొంత కాలంగా వరణ్ బజాజ్ నందు రికవరి సెక్షన్ నందు పనిచేస్తూ క్రికేట్ అంటే పిచ్చికలదు అదేక్రమంలో తన స్నేహితుడు అయిన నానితో కలసి డబ్బులు పన్నంగా పెట్టి క్రికేట్ బెట్టింగ్ సెల్ పోన్ ద్వారా ఆడుతున్నారనే వచ్చిన పక్క సమాచారం మేరకు సత్యన్నారయణపురం పోలీసువారు కేదారేశ్వరపేట మట్టి రోడ్డులో వద్ద మోదింద్రన్ ఉదయభాస్కర రావును అదుపులోకి తీసుకుని అతని తోపాటు నాని అను అతనిని కూడా క్రికేట్ బెట్టింగ్ సెల్ ఫోన్ ద్వారా ఆడుతున్నారని అది చట్టరిత్యా నేరం అని వారిని ది. 13. 04. 2017వ తేది అరెస్టు చేసి వారి వద్ద 30,000 వేల నగదు, ఒక సెల్ ఫోన్‌లు స్వాధీనం చేసుకోండం జరిగింది.

--xx--